RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 288 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్ ఆదివారం 23 జూన్ 2024



# జగన్ అక్రమ నిర్మాణాన్ని కూలగొట్టిన చంద్రబాబు సర్కార్.!

**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 22:**
రాజధాని అమరావతిని ఎందుకూ పనికి రాని ప్రాంతంగా మార్చడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎన్నో ప్రయత్నాలు చేశాడు. ఆర్5 జోన్ ప్రాంతాన్ని కొత్త గా సృష్టించి రాజధాని మాస్టర్ ప్లాన్ ను విధ్వంసం చేసే ప్రయత్నాన్ని కూడా జగన్ రెడ్డి చేసిన విషయం మనకు తెలిసిందే.రాజధానికి వెన్నెముకలాంటి సీడ్ యాక్సెస్ రోడ్డును కూడా జగన్ రెడ్డి విధ్వంసం చేసేందుకు కుట్రపన్నారు. రాజధాని సీడ్ ఆక్సిస్ రోడ్డు కీ అడ్డంగా వైసిపి పార్టీ ఆఫీసు కట్టేందుకు ప్రయత్నాలు జరిగాయి. సరిగ్గా సీడ్ యాక్సిస్ రోడ్డు కి ప్రపోజ్ చేయబడిన స్థలంలో , పార్టీ ఆఫీస్ కోసం లీజుకు తీసుకుని పర్మిషన్లు లేకుండా నిర్మాణం చేపట్టారు. రాజధానికి రోడ్డు లేకుండా చేయాలనుకున్న జగన్ రెడ్డి బుద్ధి బయటపడింది. దాంతో సత్వర చర్యలు తీసుకున్న చంద్రబాబు ప్రభుత్వం తాడేపల్లిలో నిర్మాణంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చివేశారు.


మిగతా 2లో

# పులివెందులలో జగన్ కు షాక్ ఇచ్చిన కార్యకర్తలు.!



**ఆంధ్ర ప్రగతి పులివెందుల జూన్ 22:**
ఏన్నికల్లో ఘోర ఓటమి పాలైన తర్వాత శనివారం జగన్ తన సొంత నియోజకవర్గం పులివెందులకు చేరుకున్నారు. గన్నవరం నుంచి విమానంలో మధ్యాహ్నం ఒంటిగంటకు కడప విమానాశ్రయానికి చేరుకున్న ఆయన%ౌ%అక్కడి నుండి రోడ్డు మార్గాన పులివెందులకు బయలుదేరారు.పులివెందుల క్యాంపు కార్యాలయం చేరుకున్న జగన్?కు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికారు. అందరికీ అభివాదం చేసుకుంటూ వాహనంపైనే నమస్కరించుకుంటూ క్యాంపు కార్యాలయంలోకి వెళ్లారు. పులివెందుల క్యాంపు కార్యాలయానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాసులు పలువురు ముఖ్య నేతలు వచ్చి జగన్?ను కలిశారు.అయితే సీఎంను చూసేందుకు పెద్ద ఎత్తున నియోజకవర్గ కార్యకర్తలు, నేతలు విచ్చేశారు. అయితే.. జగన్‌ను కలవడానికి చాలా మంది కార్యకర్తలు ప్రయత్నించగా వ్యక్తిగత సిబ్బంది, సెక్యూరిటీ అడ్డుకుంది. దీంతో ఓటేసి గెలిపించిన మమ్మల్నే జగన్ కలవకపోవడం ఏంటి..? సెక్యూరిటీ ఎందుకిలా తోసేస్తోంది..? అంటూ ఆగ్రహంతో కార్యకర్తలు రగిలిపోయారు. జగన్ డౌన్.. డౌన్ అంటూ కొందరు కార్యకర్తలు నినాదాలు సైతం చేయడం గమనార్హం. ఎక్కడ్నుంచో వచ్చిన తమను జగన్‌ను చూడటానికి, కనీసం ఇంట్లోకి పంపకుండా సిబ్బంది అడ్డుకున్నట్లు కార్యకర్తలు చెబుతున్నారు. ఈ ఘటనతో జగన్ నివాసం వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణమే నెలకొంది.

## ఇది కథ దేవుడు రాసిన స్క్రిప్ట్.!



ఆంధ్ర ప్రగతి ఆమరావతి జూన్ 22:
ఆనాడు 23 సీట్లు వస్తే దేవుడు రాసిన స్క్రిప్ట్ అని హేళన చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తు చేశారు. ఇవాళ కూటమికి 164 సీట్లు వచ్చాయని, ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్ అని రీకౌంటర్ ఇచ్చారు.రెండో రోజు ఎపి శాసన సభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. 16వ శాసనసభ స్పీకర్‌గా చింతకాయల అయ్యన్నపాత్రుడిని ఎంఎల్ఎలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు శాసన సభలో మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను అసెంబ్లీ గేటు కూడా తాకనీయమని విమర్శించారని, ఇవాళ 21 సీట్లలో పోటీ చేసి అన్ని స్థానాలలో గెలిపించిన వ్యక్తి పవన్ అని ప్రశంసించారు.ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ గెలవాలో తెలిసిన వ్యక్తి పవన్ అని కొనియాడారు. వైనాట్ 175 అని చెప్పి 11 తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. తన జీవితంలో ఎప్పుడూ చూడని సభ 15వ శాసన సభ అని, 15వ శాసన సభను కౌరవ సభగా మనం భావించామని చంద్రబాబు ధ్వజమెత్తారు. అత్యున్నత గౌరవప్రదమైన సభగా 16వ సభను మనం తీర్చిదిద్దాలని, ప్రజా జీవితాలను మార్చే శక్తి ప్రభుత్వ విధానాలకు ఉందని, కానీ ఈ సభ ప్రభుత్వ విధానాలను రూపకల్పన చేస్తుందన్నారు. తెలుగు బిడ్డ, మాజీ ప్రధాని పివి నరసింహారావు ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారని, పివి సంస్కరణలు ఆదర్శంగా తీసుకొని అనేక పాలసీలు తీసుకొచ్చామన్నారు.

## ఆ మూడు చానళ్లపై నిషేధం ఎత్తివేశాను- స్పీకర్ అయ్యన్న

**-గత ప్రభుత్వంలో ఈటీవీ, ఏబీఎన్, టీవీ5 చానళ్లపై నిషేధం.**

**-నేడు ఏపీ అసెంబ్లీ స్పీకర్ గా అయ్యన్న పాత్రుడు ఎన్నిక.**

**-చానళ్లపై నిషేధం ఎత్తివేత ఫైలుపై తొలి సంతకం చేశానన్న అయ్యన్న.**

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 22:
ఏపీ అసెంబ్లీ స్పీకర్ గా బాధ్యతలు అందుకున్న అయ్యన్నపాత్రుడు మూడు చానళ్లపై నిషేధం ఎత్తివేత ఫైలు మీద తొలి సంతకం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, టీవీ5 చానళ్లను అసెంబ్లీ లైవ్ కవరేజీ ఇవ్వకుండా నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఇవాళ అసెంబ్లీ స్పీకర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తన చాంబర్ కు వచ్చిన అయ్యన్నపాత్రుడు మీడియాతో మాట్లాడారు. ఆ మూడు చానళ్లపై ఇంకా నిషేధం కొనసాగుతున్న విషయం తనకు నిన్ననే తెలిసిందని వెల్లడించారు. అందుకే, ఇవాళ స్పీకర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే... ఆ మూడు చానళ్లపై నిషేధం ఎత్తివేస్తూ సంతకం చేశానని తెలిపారు. "టీవీ చానళ్లలో రకరకాలు ఉంటాయి. వార్తా చానళ్లకు వాటి విలువ వాటికి ఇవ్వాలి. టీవీ చానళ్లకు



పార్లమెంటులోనూ ఇస్తారు, ఎక్కడైనా ఇస్తారు. అలాంటిది... టీవీ5, ఈనాడు, ఆంధ్రజ్యోతి చానళ్ల మీదే నిషేధం ఎందుకు? వాటిపై ఇంకా నిషేధం ఎత్తివేయలేదన్న సంగతి నిన్న తెలియడంతో అందరం కూర్చుని చర్చించాం. అలాగని ఇతర చానళ్లను కక్షసాధింపు ధోరణితో చూడం. మాకు అన్ని చానళ్లు సమానమే. అందరినీ ఒకే దృష్టితో చూస్తాం. ఆ గౌరవాన్ని అందుకుంటే అందుకుంటారు... లేకపోతే పోతారు" అంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు.

# ధరలు తగ్గించలేదు

## శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం మరియు లడ్డూ ధరల్లో ఎటువంటి మార్పు లేదు -టీటీడీ.



ఆంధ్ర ప్రగతి తిరుపతి జూన్ 22:
తిరుమల శ్రీవారి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం మరియు రూ. 50 లడ్డూ ప్రసాదం ధరల్లో ఎటువంటి మార్పు లేదని టీటీడీ స్పష్టం చేసింది.పలు సామాజిక మాధ్యమాలలో శ్రీవారి లడ్డు ధరలు, ప్రత్యేక ప్రవేశ దర్శనం ధరలును టీటీడీ సవరించినట్లు వస్తూన్న వార్తలు అవాస్తవమని భక్తులకు తెలియజేయడమైనది.ప్రత్యేక ప్రవేశ దర్శనం కొరకు దళారులను సంప్రదించొద్దు భక్తులకు టీటీడీ విజ్ఞప్తి ఈ రోజు కొన్ని వాట్సాప్ గ్రూపులలో తిరుమల దర్శనానికి సంబంధించి అధిక ధరలకు ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు పొంద వచ్చునని కొంతమంది వారి ఫోన్ నంబర్లతో కూడిన సమాచారం సర్కులేట్ అవుతున్నది.వాస్తవానికి శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సంబంధించి టీటీడీ వెబ్సైట్ ద్వారానే కాకుండా వివిధ రాష్ట్రాలకు సంబంధించిన టూరిజం విభాగాలకు కొంత టికెట్ల కేటాయింపు జరిగింది. భక్తులు ఎవరైనా సంబంధిత టూరిజం ద్వారా ఈ టిక్కెట్లను పొందే సౌకర్యం ఉన్నది. టూరిజం ద్వారా రావాలి అనుకొనే భక్తులు, దళారీ ల ద్వారా కాకుండా, నేరు గా, రాష్ట్ర టూరిజం వెబ్సైట్ ద్వారా కూడా దర్శనం ప్యాకేజీ టికెట్స్ పొందే అవకాశం ఉంది. భక్తులు గమనించ గలరు.అయితే కొందరు దళారులు అమాయకులను తాము సదరు టూరిజం వెబ్సైట్ ద్వారా మీకు టిక్కెట్లు బుక్ చేసి ఇస్తామని ఇందుకుగాను ధర ఎక్కువ అవుతుందని పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది.ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల బుకింగ్ లో అమాయకులైన భక్తులను మోసగిస్తున్న దళారులపై టిటిడి విజిలెన్స్ విభాగము కఠిన చర్యలు తీసుకుంటుందని తెలియజేయడమైనది అంతేకాకుండా ఇటువంటి దళారుల మాటి నమ్మి మోసపోవద్దని భక్తులకు విజ్ఞప్తి చేయడమైనది.

# బసవతారకం హాస్పిటల్ ఏపీ లో ప్రారంభిస్తాం.!

## -హాస్పిటల్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ.

ఆంధ్ర ప్రగతి హైదరాబాద్ జూన్ 22:
బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ 24వ వార్షికోత్సవ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు.అలాగే ఈ కార్యక్రమానికి బసవతారకం కాన్సర్ హాస్పిటల్ మేనేజింగ్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ, మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావు అలాగే డా.నోరి దత్తాత్రేయుడు హాజరయ్యారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు.బసవతారకం హాస్పిటల్ ఎంతో మంది పేదలకు సేవలందిస్తోందని ఆయన తెలిపారు. నిస్వార్థంగా పేదలకు సేవలందించేందుకే ఈ హాస్పిటల్ నిర్మించినట్లు ఆయన తెలిపారు. ఈ సంస్థకు అనుమతులపై తన దృష్టికి రాగానే కేబినెట్‌లో చర్చించి




పరిష్కరించామని ఆయన వెల్లడించారు. హిందూపూర్ ఎంఎల్ఏ, బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్ చైర్మెన్ బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి అందరికి ఆదర్శం.ఆయన ఈ వేడుకకు రావడం ఎంతో ఆనందంగా వుంది .స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ఎంతో దూర దృష్టి కలిగిన వ్యక్తి.. మంచి ఆలోచన తో ఈ హాస్పిటల్ నిర్మించారు.ఆనాడు బండలతో నిండి వున్న ఈ స్థలంలో బసవతారకం ఆస్పత్రి కట్టారు.ఇప్పటికి మంచి సేవలు అందుతున్నాయి..భారత మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారి వాజ్ పేయి గారు అప్పట్లోనే ఈ హాస్పిటల్ కోసం 6 కోట్లు మంజూరు చేసి హాస్పిటల్బ లోపేతానికి దోహదపడ్డారు..ఇటువంటి గొప్ప హాస్పిటల్ కి ఛైర్మన్ గా పని చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రం ఎమ్మెల్యే గా హిందూపురం ప్రభుత్వ హాస్పిటల్ ని తీర్చి దిద్ది కార్పోరేట్ తరహా వైద్యం అందిస్తున్నాం.. అలాగే ఆంధ్ర ప్రదేశ్ లో కూడా త్వరలో బసవతారకం కాన్సర్ హాస్పిటల్ ప్రారంభించ నున్నాం.. ఇప్పటికే ఆంధ్ర రాష్ట్రంలో గతంలోనే చంద్రబాబు స్థలం కేటాయించారు.. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు బాలయ్య తెలిపారు.

# జగన్ అక్రమ నిర్మాణాన్ని కూలగొట్టిన చంద్రబాబు సర్కార్.!

ఉదయం 5:30 గంటల సమయంలో పొక్లైన్లు, బుల్డోజర్లతో కూల్చివేత ప్రారంభించారు. శ్లాబ్‌కు సిద్ధంగా ఉన్న భవనాన్ని అధికారులు కూల్చివేశారు. కూల్చివేతకు సీఆర్డీయే ప్రిలిమినరీ ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ నిన్న హైకోర్టును వైయస్సార్‌సీపీ ఆశ్రయించింది. అయితే చట్టాన్ని మీరి వ్యవహరించ వద్దని హైకోర్టు ఆదేశం జారీ చేసింది. సీఆర్డీయే కమిషనర్‌కు హైకోర్టు ఆదేశాలను వైయస్సార్‌సీపీ న్యాయవాది తెలిపారు.హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ వైయస్సార్‌సీపీ కార్యాలయభవనాన్ని కూల్చివేశారంటూ వైయస్సార్‌సీపీ ఆరోపిస్తున్నది. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం సీతానగరంలో వైకాపా కార్యాలయం కోసం అక్రమంగా భవనాన్ని నిర్మిస్తున్నారు. నీటి పారుదల శాఖ స్థలంలో పార్టీ కార్యాలయం నిర్మాణాన్ని చేపట్టారు. బోట్ యార్డుగా ఉపయోగిస్తున్న స్థలాన్ని తక్కువ ధరకు లీజుతో వైకాపా కార్యాలయం కోసం అప్పటి జగన్ సర్కార్ కట్టబెట్టింది.ఈ అక్రమ నిర్మాణంపై వైకాపాకు సీఆర్డీఏ నోటీసులు జారీ చేసింది. శనివారం ఉదయం అధికారులు కూల్చివేతలు చేపట్టారు. జగన్ రెడ్డి తాడేపల్లిలో వైకాపా కార్యాలయం కోసం ఇరిగేషన్ భూమిని ఆక్రమించి, అనధికారికంగా వైకాపా కడుతున్న పార్టీ కార్యాలయ నిర్మాణాన్ని ఎంటీఎంసీ అధికారులు కూల్చివేశారు. అధికారం అండతో తాడేపల్లిలో 202/%ూ%1 సర్వే నంబర్లోని 2 ఎకరాల ఇరిగేషన్ భూమిని పార్టీ కార్యాలయానికి జగన్ కేటాయించుకున్నారు.2 ఎకరాల్లో భవనాలు కట్టి.. మిగిలిన 15 ఎకరాలు కొట్టేయడానికి వైకాపా నేతలు ప్రణాళిక సిద్ధం చేశారు. స్థలం స్వాధీనానికి ఇరిగేషన్ శాఖ అంగీకారం లేదు. సీఆర్డీఏ, ఎంటీఎంఈ, రెవెన్యూ శాఖలు ఈ భూమిని వైకాపాకు హ్యాండోవర్ చేయలేదు. వైకాపా కార్యాలయ నిర్మాణానికి కనీసం ప్లాన్ కోసం కూడా దరఖాస్తు చేయలేదు. నీటిపారుదల శాఖ భూమిని కబ్జా చేసి.. ఏ ఒక్క అనుమతి లేకుండా కార్యాలయ నిర్మాణం చేపట్టారు.

వైకాపా కబ్జాలపై తెదేపా గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సీఆర్డీఏ, ఎంటీఎంసీ కమిషనర్లను కోరారు. దీంతో ఎంటీఎంసీ ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత చేపట్టారు.

# నిరుద్యోగ ఉపాధ్యాయుల కోసం మరోసారి టెట్ నిర్వహించాలి.

## - మంత్రి నారా లోకేశ్?కు టీడీపీ ఎమ్మెల్సీల వినతి



**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 22:** రాష్ట్రంలో అత్యధిక పోస్టులతో మెగా డీఎస్సీ విడుదల చేసినందున నిరుద్యోగ ఉపాధ్యాయులకు అవకాశం కల్పించే విధంగా మరోసారి టెట్ నిర్వహించాలని తెలుగుదేశం ఎమ్మెల్సీలు కోరారు. దీనిపై విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్?ను, శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, చిరంజీవి, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ రాజు కలిసి వినతి పత్రం అందించారు. తమ విన్నపం పట్ల లోకేశ్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.అయితే ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ ప్రకారం చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి సంతకం మెగా డీఎస్సీపై పెట్టిన విషయం తెలిసిందే. దీంతో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. అన్ని రకాల పోస్టులు కలిపి 16,347 భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు సంబరాలు చేసుకున్నారు. ఉపాధ్యాయుడు కావాలన్న తమ కల నెరవేరే రోజు ఇచ్చినందుకు థ్యాంక్యూ సీఎం సార్ అంటూ ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు ఇచ్చిన మాటపై నిలబడ్డారంటూ కొనియాడారు. ఇప్పుడు మరికొంత మంది నిరుద్యోగులకు అవకాశం కల్పించే విధంగా మరోసారి టెట్ నిర్వహించాలని టీడీపీ ఎమ్మెల్సీలు విద్యాశాఖ మంత్రిని కోరటం విశేషం.

# జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్,డీజిల్

**ఢిల్లీలో ముగిసిన జీఎస్టీ కౌన్సిల్ 53వ సమావేశం...**

**కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జీఎస్టీ కౌన్సిల్ సమావేశం**




**ఆంధ్ర ప్రగతి ఢిల్లీ జూన్ 22:**
ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 53వ సమావేశం ముగిసింది. దీనికి సంబంధించిన వివరాలను నిర్మలా సీతారామన్ వెల్లడించారు. సెక్షన్ 73 కింద విధించే జరిమానాలపై ప్రధానంగా చర్చించినట్టు వెల్లడించారు. జరిమానాలపై వేస్తున్న వడ్డీ ఎత్తివేయాలన్న ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. సీజీఎస్టీ చట్టంలో సవరణలకు జీఎస్టీ కౌన్సిల్ ప్రతిపాదించిందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇక, అన్ని కార్టన్ బాక్సులపై జీఎస్టీని 12 శాతానికి తగ్గించాలని నిర్ణయించామని చెప్పారు. ఆపిల్, ఇతర పండ్ల వ్యాపారులకు ఈ నిర్ణయంతో మేలు కలుగుతుందని, ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్ లోని ఆపిల్ సాగుదారులకు లాభిస్తుందని అన్నారు. స్ప్రింకర్లపై జీఎస్టీని 12 శాతానికి తగ్గించాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. ఈ నిర్ణయం వ్యవసాయరంగానికి ప్రోత్సాహకరంగా ఉంటుందని తెలిపారు. అల్యూమినియం, స్టీల్ పాల క్యాన్లపై, సోలార్ కుక్కర్లపై కూడా జీఎస్టీని 12 శాతానికి తగ్గించాలని నిర్ణయం తీసుకున్నామని నిర్మలా సీతారామన్ తెలిపారు. రైల్వే ప్లాట్ ఫాం టికెట్లు, రైల్వే శాఖ అందించే వెయిటింగ్ రూమ్ సేవలు, రిటైరింగ్ రూమ్ సేవలు, సామాన్లు భద్రపరుచుకునే సౌలభ్యం, రైల్వే శాఖ ప్లాట్ ఫాంలపై అందించే బ్యాటరీ ఆధారిత వాహన సేవలను కూడా జీఎస్టీ నుంచి మినహాయించనున్నట్టు తెలిపారు. ఇక, రేట్ రేషనలైజేషన్ మంత్రుల సంఘం చైర్మన్ గా బీహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరిని నియమించినట్టు నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

# వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు దస్త్రంపై తొలి సంతకం.

**-ప్రభుత్వ కార్యాలయాలకు దశల వారీగా సోలార్ విద్యుత్ కనెక్షన్లకు రెండో సంతకం.**

**-విద్యుత్ సంస్కరణలకు ఆద్యుడు సియం చంద్రబాబు ఆయన తీసుకువచ్చినన్ని సంస్కరణలు దేశంలో మరెవరూ తీసుకురాలేదు.**

**- రాష్ట్ర ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్**




ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 22: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా 40వేల 336 వ్యవసాయ విద్యుత్ కనక్షన్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ దస్త్రంపై తొలి సంతకం చేశారు.ఈమేరకు శనివారం అమరావతి రాష్ట్ర సచివాలయంలో ఆయన వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ఇంధనశాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈసందర్భంగా 40వేల 336 కొత్త వ్యవసాయ విద్యుత్ కనక్షన్లు మంజూరు చేస్తూ దస్త్రంపై తొలి సంతకం చేశారు.అలాగే ప్రభుత్వ కార్యాలయాలకు దశలవారీగా సోలార్ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు సంబంధించిన దస్త్రంపై రెండో సంతకం చేశారు.అదే విధంగా ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో ఇంటింటికి మూడు కిలోవాట్ల సోలార్ విద్యుత్ అందించే కార్యక్రమానికి సంబంధించిన దస్త్రంపై మూడో సంతకం చేశారు.అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ తనకు విద్యుత్ శాఖ మంత్రిగా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన రీతిలో విద్యుత్ ను అందించేందుకు విద్యుత్ సరఫరా డిమాండులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని స్పష్టం చేశారు.దేశంలో విద్యుత్ సంస్కరణలకు ఆద్యుడు చంద్రబాబు నాయుడని ఆయన తీసుకు వచ్చినన్ని విద్యుత్ సంస్కరణలు మరెవరూ తీసుకురాలేదని అన్నారు.


దేశంలోనే ఉత్తమ విద్యుత్ శాఖగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖను తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా ప్రయత్నం చేస్తానని విద్యుత్ శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేసి విద్యుత్ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన రీతిలో సేవలు అందించే విధంగా పనిచేయాలని మంత్రి రవికుమార్ ఆకాంక్షించారు.గత ప్రభుత్వం విద్యుత్ శాఖను నిర్వీర్యం చేయడమే గాక 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపిందని ఆరోపించారు.ముఖ్యమంత్రి వర్యులతో చర్చించి అవసరాన్నిబట్టి విద్యుత్తు చార్జీల పెంపుదలపై నిర్ణయం తీసుకుంటామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,ఒంగోల్ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి,బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్,బాపట్ల ఎమ్మెల్యే వి.నరేంద్ర వర్మ,పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్,పలువురు ఇతర ప్రజాప్రతినిధులు,ఇంధనశాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అయ్యన్నను స్పీకర్ గా చూడటం ఆనందంగా ఉంది

**సీనియర్ సభ్యుడ్ని స్పీకర్ గా చూడటం ఆనందంగా ఉంది**
**40 ఏళ్ల రాజకీయ జీవితం.. ఏడు సార్లు ఎమ్మెల్యే,**
**ఎంపిగా , 16 ఏళ్ళు మంత్రిగా ఉండటం ఆయనకే సాధ్యం**
**పార్టీని కన్నతల్లిగా భావించిన మహోన్నతుడు అయ్యన్న**
**అయిదేళ్లలో ఏకంగా 23 కేసులు ఎదుర్కొన్న నేత**
**చివరికి జగన్ ఆయనపై ఏకంగా రేప్ కేస్ పెట్టడం దారణం**
**గత పాలకుడి చేతిలో అయ్యన్న కష్టాలు కన్నీళ్లు తెప్పిస్తాయి**
**కొత్త సభ్యులకు చంద్రబాబు**





**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 22:**
తెలుగు రాష్ట్రాల్లోని అత్యంత సీనియర్ శాసనసభ్యుల్లో ఒకరైన అయ్యన్నపాత్రుడు నేడు శాసనసభ అధ్యక్ష పదవిలో చూడడం చాలా సంతోషంగా ఉందన్నారు టిడిపి సభానాయకుడు చంద్రబాబు.. గతంలో మిమ్మల్ని సభలో ఎమ్మెల్యేల మధ్య చూసిన తాను ఇప్పుడు అధ్యక్ష స్థానంలో చూస్తుంటే మరింత ఎంతో ఆనందంగానూ, గర్వంగానూ ఉందని పేర్కొన్నారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ గా చింతకాయల అయ్యన్నపాత్రుడిని ఆయన స్పీకర్ చైర్ లో కూర్చోబెట్టిన అనంతరం చంద్రబాబు ప్రసంగిస్తూ, అందరి ఆమోదంతో, 16వ శాసనసభ స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మీకు నా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు అని తెలిపారు%ౌ %ఆనాడు ఎన్టీఆర్ పార్టీ స్థాపించి, యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపు ఇచ్చిన మేరకు అయ్యన్నపాత్రుడు రాజకీయాల్లోకి వచ్చారని, అప్పటికి ఆయన వయసు 25 సంవత్సరాలని చెప్పారు.. అక్కడ్నించి ఏడు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారిగా ఎంపీగా గెలిచి మంత్రిగానూ తెలుగు రాష్ట్రాల్లో తనదైన ప్రత్యేక ముద్రను వేయగలిగారని ప్రశంసించారు.. ఏ పదవి ఇచ్చినా ఆ పదవికి వన్నె తీసుకువచ్చిన వ్యక్తి అయ్యన్న పాత్రుడు అని చంద్రబాబు చెప్పారు..

ఏడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలవడం, 16 ఏళ్లు మంత్రిగా పనిచేయడం, 1996లో అనకాపల్లి ఎంపీగా గెలుపొందడం, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా పదేళ్లు పనిచేయడం%ౌ% సాంకేతిక విద్య, అటవీ శాఖ, రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా,. మూడు సార్లు రోడ్లు భవనాల శాఖ మంత్రిగా పనిచేయడం ఆయన ప్రతిభ దక్కిన గౌరవం అంటూ విశ్లేషించారు..

అయ్యన్న పాత్రుడు పోరాట యోధుడని,, రాజీపడని నాయకుడని అంటూ , విశిష్టమైన లక్షణాలు ఉండే వ్యక్తి. తెలుగు రాష్ట్రాల్లో ఏ మారుమూల ప్రాంతంలోనైనా అయ్యన్నపాత్రుడు గురించి అడిగితే చెబుతారన్నారు.. . ఆయన వయసు 66 సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పుడు కూడా ఫైర్ బ్రాండే నంటూ . ఆయన చివరి క్షణం వరకు ఫైర్ బ్రాండ్ గానే కొనసాగుతారని తేల్చి చెప్పారు చంద్రబాబు..

ఈ అసెంబ్లీలో చాలామంది మొదటిసారి ఎమ్మెల్యేగా వచ్చిన వాళ్లు ఉన్నారని,%ౌ% కొందరు రెండోసారి ఎమ్మెల్యేలుగా వచ్చిన వాళ్లు ఉన్నారని అంటూ అయ్యన్నపాత్రుడు 42 ఏళ్లుగా ఒక నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని, అక్కడే ఏడు పర్యాయాలు గెలవడం అనేది ఒక అరుదైన విషయమని చంద్రబాబు చెప్పారు.. చాలామందికి రెండు, మూడు సార్లు గెలిచేసరికి వారి మనస్తత్వం మారిపోతుందని . అయ్యన్నపాత్రుడు అందుకు భిన్నమైన వ్యక్తి అని పేర్కొన్నారు. అప్పటికీ ఇప్పటికీ అదే చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని,. పార్టీని కన్నతల్లిలా భావిస్తూ 42 ఏళ్లుగా పసుపు జెండాను మోస్తూనే ఉన్నారని ప్రశంసలు కురిపించారు..

## ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చింది. దీంతో అసెంబ్లీకి ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక కోసం రెండు రోజుల పాటు ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించగా.. మొదటి రోజు ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎమ్మెల్యేలను ప్రమాణ స్వీకారం చేయించారు.

%రెండో రోజు అసెంబ్లీ స్పీకర్ గా టీడీపీకి చెందిన అయ్యన్నపాత్రుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు ఏపీ సభాధ్యక్షులు గా ఎన్నికైన అయ్యన్నకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం ఏపీ అసెంబ్లీని నిరవధిక వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రకటించారు. కాగా రెండో రోజు సమావేశాలకు వైసీపీ సభ్యులు దూరంగా ఉన్నారు.

# సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు కల్పించండి

## -ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి చర్యలు తీసుకోండి. -జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 22:

జిల్లాలోని అన్ని సంక్షేమ, గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు సంబంధిత హాస్టళ్ల ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. శనివారం ఆయన చాంబర్లో నంద్యాల జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్ళు, గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు, కల్పిస్తున్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్ళు, గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశాలు కల్పించి విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత హాస్టళ్ల ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఏడు అంబేద్కర్ గురుకుల పాఠశాలలు, ఆరు జ్యోతిరావు పూలే పాఠశాలల్లో సీట్లన్నీ



భర్తీ అయి మిగిలి ఉన్న విద్యార్థులను ఎస్టీ హాస్టళ్లలో ప్రవేశానికి సంబంధిత వివరాలను గిరిజన సంక్షేమ అధికారికి సోమవారం లోగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్టీ హాస్టళ్లలో 75 శాతం సీట్లు భర్తీ అయ్యాయని డిటిడబ్ల్యూఓ కలెక్టర్ కు నివేదించగా గురుకుల, సంక్షేమ హాస్టళ్లలో సీట్లు దొరకని విద్యార్థులకు జిల్లాలో ఉన్న 13 ఎస్టీ హాస్టళ్లలో ప్రవేశం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే 38 సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, 34 బీసీ వెల్ఫేర్ హాస్టళ్లలో సీట్లు భర్తీ అయిన విద్యార్థుల ప్రవేశాలు, కల్పిస్తున్న వసతి సౌకర్యాలపై సంబంధిత అధికారుల నుండి ఆరా తీస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీట్ల భర్తీ, హాస్టల్లోని మౌలిక సదుపాయాలపై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో సంబంధిత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి నార్మ్స్ ప్రకారం సీట్ల భర్తీ, వసతి సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. 46 కేజీబివి రెసిడెన్షియల్ స్కూళ్లలో ఇంటర్మీడియట్ సీట్లు మినహా అన్నీ భర్తీ అయినట్లు విద్యాశాఖ జిసిడిఓ కలెక్టర్ కు నివేదించారు. సంక్షేమ హాస్టల్లో ఉత్తీర్ణతాశాతంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ మెరుగైన ఫలితాల సాధనకు సంబంధిత హాస్టళ్ల ప్రిన్సిపాల్ లు విశేష కృషి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని హాస్టళ్లకు పర్యవేక్షణ నిమిత్తం స్పెషల్ అధికారులు, తాసీల్దార్లను పంపిస్తానని ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెరుగైన రీతిలో హాస్టళ్లను తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు. ఆహార పదార్థాల నాణ్యత, భోజనశాల, వంట గదులు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శివప్రసాద్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మీదేవి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, జ్యోతిరావు పూలే పాఠశాల ప్రిన్సిపల్ ఫ్లోరమ్మ, జిసిడిఓ నాగసువర్చల తదితరులు పాల్గొన్నారు.



# ఫారెస్టు అధికారుల వేదిపులు తగదు

## -సిపిఐ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్.

**ఆంధ్ర ప్రగతి పచ్చర్ల జూన్ 22:** నంద్యాల జిల్లాలోని పచర్ల గ్రామంలో వున్నా చెంచులపై ఫారెస్టు అధికారుల వేదింపులు తగ్గించుకోవాలని వారిపై సహనంతో నడుచుకోవాలని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు గాలి రవిరాజ్ కోరారు పచ్చర్ల గ్రామానికి విచ్చేసిన ఆయన అక్కడ వున్నా చెంచు లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ పచ్చర్ల గ్రామంలో వున్నా చెంచులకు ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందడంలేదని వారి జీవన విధానం అడవిలో వున్నా దోమతేరా కర్రలను తీసుకొని అమ్ముకోవడం అని వారు తెలిపారని గతంలో అధికారుల వేదింపులు లేవని ఇప్పుడు అధికారుల వేదింపులు ఎక్కువైయ్యాయని అందువల్ల తమ జీవన విధానం పై భారం పడి బతుకు దెరువు కోల్పోతున్నామని కనుక అధికారులు తమపై దయచుపాలని వారు కోరారు. ఫారెస్టు అధికారులు వారి జీవన విధానం పై దెబ్బ తీయకుండా వారిని ఆదుకోవాలని అలాగే వారికి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను సరిగా అందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# నీట్ పరీక్షను మరల నిర్వహించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 22:



నీట్ పరీక్షను మరల నిర్వహించాలని పేపర్ లీక్ చేసిన వారి పైన సిబిఐ ఎంక్వయిరీ చేసి వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని మరలా ఇటువంటి లీకేజీ పునరావృతం కాకుండా చూడాలని వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. దాదాపుగా దేశం మొత్తం 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు సంబంధించిన నీట్ పరీక్షలో 67 మందికి 720/720 మార్కులు రావడం ఈ అనుమానానికి ఆస్కారం కలిగింది గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒకే ఇన్స్టిట్యూట్లో విద్యను అభ్యసించిన విద్యార్థులకు మరియు ఒకే సెంటర్లో పరీక్ష రాసినటువంటి విద్యార్థులకు సంబంధం లేకుండా గ్రేస్ మార్కులు యాడ్ చేసిన విద్యార్థులకు ఈ విధమైనటువంటి మార్కులు రావడం జరిగింది భారత ప్రధాని నరేంద్ర మోడీ మనకి బాత్ లో విద్యార్థులకు సంబంధించి అనేక అంశాలు మాట్లాడడం జరుగుతుంది ఈ విషయంలో ఇప్పటివరకు స్పందించలేదు ఇప్పటికైనా స్పందించి మరల ఎగ్జామ్ నిర్వహించాలని కోరుకుంటున్నాము వైద్య విద్యకు సంబంధించి ఇటువంటి విధానాలు అవలంబిస్తే దేశ భవిష్యత్తుకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని లీకేజీ జరగడం వల్ల అసమర్థులైన వైద్య విద్యార్థులు వైద్య విద్యను అభ్యసిస్తారు వారి వల్ల దేశానికి చాలా ప్రమాదం కావున ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి నిర్వహించిన సమస్త మీద కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి పునరావృతం కాకుండా చూసుకోవాలని మరోసారి పరీక్ష నిర్వహించాలని కోరుకుంటున్నాం.

# నల్లమల అటవీ ప్రాంతంలో ట్రైనీ ఐఏఎస్ ల బృందం

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 22:**
2023 బ్యాచ్ కు చెందిన ట్రైనీ ఐఏఎస్ ల బృందం బైర్లూటి నల్లమల్ల అటవీ ప్రాంతంలో పర్యటించింది. శనివారం ఏపీ దర్శన్ ప్రోగ్రామ్ కింద నాగార్జునసాగర్ శ్రీశైలం - పులుల అభయారణ్యంపై ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసేందుకు ట్రైనీ ఐఏఎస్ ల బృంద అధికారులైన సిహెచ్ కళ్యాణి, హిమవంశీ, ఎస్.జగన్నాథ్, వినూత్న, భావన, శుభం నోకల్ తదితరులు బైర్లూటి నల్లమల్ల అడవుల్లో పర్యటించి ప్రాజెక్టు రిపోర్టుకు అవసరమైన వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్



రెడ్డిలు ట్రైనీ ఐఏఎస్ ల బృందాన్ని కలిసి జిల్లా అడ్మినిస్ట్రేషన్, నైసర్గిక స్వరూపము, అటవీ విస్తీర్ణం తదితర అంశాలపై వివరించారు. ఐటీడీఏ ప్రాజెక్టు



అధికారి రవీంద్రనాథరెడ్డి చెంచుగూడెంలలో నివసిస్తున్న గిరిజనుల జీవన విధానం, అటవీ ఉత్పత్తులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ట్రైనీ ఐఏఎస్ ల బృందానికి కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు గుర్తుగా నంది విగ్రహ జ్ఞాపికలను అందచేశారు. అనంతరం చెంచుగూడెంలలో నివసిస్తున్న గిరిజనులతో ట్రైనీ ఐఏఎస్ ల బృంద అధికారులు ముచ్చటించి ప్రాజెక్ట్ రిపోర్టుకు అవసరమైన వివరాలు సేకరించారు.

# స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం

## -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 22:
జూన్ 22 జూన్ 22 న శ్రీ అన్నే అంజయ్య వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులనసమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.శ్రీ అన్నే అంజయ్య కృష్ణా జిల్లాలోని ముదునూరు గ్రామంలో 1905 లో జన్మించాడు.



ఈయన సహాయ నిరాకరణ ఉద్యమంలో చేరి, కార్యకర్తల శిక్షణ కోసం వాల్మీకి ఆశ్రమాన్ని నెలకొల్పాడు. మహాత్మాగాంధీని అనుసరించి హైదరాబాద్ సంస్థానంలో ఖాదీ ప్రచారం కొరకు అనేక కేంద్రాలను స్థాపించాడు. ఉప్పు సత్యాగ్రహం లో పాల్గొని ఆరు నెలలు కఠిన కారాగార శిక్షను అనుభవించాడు. 1932 శాసనోల్లంఘనోద్యమం లో కూడా పాల్గొని మరొక ఆరు నెలలు శిక్షకు లోనయ్యాడు. ఈయన "కాంగ్రెస్" అను పేరుతో పత్రిక నడిపాడు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 33 నెలలు వివిధ కారాగారాలలో ఉన్నాడు. సుభాష్ చంద్ర బోస్ స్థాపించిన ఫార్వర్డ్ బ్లాకు ఆంధ్రాశాఖకు అధ్యక్షుడిగా కొంతకాలం పనిచేశాడు. "మాతృభూమి" పత్రికకు సంపాదకుడుగా మూడు సంవత్సరాలు పనిచేశాడు. ఈయన 22 జూన్ 1975 తేదీన హైదరాబాద్ లో పరమపదించాడు. మన దేశం కోసం అహర్నిషలు కష్ట పడి ప్రాణాలు త్యాగం చేసిన మన స్వాతంత్ర్య సమరయోధులను అనుక్షణం స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# ఈ నెల 24వ తేదీ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార విధాన కార్యక్రమం.

## -జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 22:



ఈ నెల 24వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార విధానం" ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా కె. శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పి జి ఆర్ ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమానికి ఈ నెల 24వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మానవుని కర్తవ్య బోధయే గీతా సారం

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 22:**


ప్రతి మానవుడు జీవితంలో ఎదురయ్యే పెను సవాళ్ళను ఎలా అధిగమించాలో తెలిపి, ధైర్యంగా ముందుకు సాగడానికి అవసరమైన శక్తిని భగవద్గీత మాత్రమే ఇస్తుందని, కష్ట సుఖాలను సంయమనంతో ఎదుర్కొనే శక్తిని పెంచుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదోని మండలం, విరూపాపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా



గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాల అనంతరం నిర్వహించిన ధార్మిక సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు ధార్మిక ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు బైలూరి యోగీశ్ ప్రభు మాట్లాడుతూ ధర్మం నశిస్తే అంతా అశాంతేనని, స్వధర్మాన్ని పాటించడంకంటే మించిన వ్రతం లేదని పిలుపునిచ్చారు. అమ్మ ఒడి కుటీరం ఆశ్రమం నిర్వాహకురాలు మాతా అనంతానందగిరి మాట్లాడుతూ విధర్మీయ శక్తులు పన్నే వలలలో అమాయకపు హిందువులు బలికాకుండా చైతన్యహిందువులు మేలుకోవాలని పిలుపునిచ్చారు. గత నాలుగు రోజుల నుండి శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రహ్లాద యాదవ్, మాజీ సర్పంచ్ జి.హనుమంతప్ప, శ్రీ వారి సేవకులు జి. సత్యనారాయణ, తి.తి.దే.ధర్మ ప్రచార మండలి సభ్యులు న్యాయకంటి భీమిరెడ్డి, సోమేశ్వర రెడ్డి, గ్రామ పురోహితులు జగదీశ్ శాస్త్రి, ఆనంద్, ఏకల్ అభియాన్ ఉపాధ్యక్షురాలు ఎస్.కె.అరుణ, వి హెచ్ పి. జిల్లా ఉపాధ్యక్షురాలు రాధారెడ్డి, నగర అధ్యక్షురాలు ఆర్.అరుణ, మంజుల, పద్మ, భీమ లింగారెడ్డి, శ్రీవారి సేవకులు ఆర్ సోమిరెడ్డి, సురేష్ , భాగ్యలక్ష్మి, లలితారెడ్డి, నాగరత్న, అనంతలక్ష్మి, సరస్వతిపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కర్నూలు పట్టణంలోని ఎస్ఆర్ జూనియర్ కాలేజీని సీజ్ చేయాలి.

ఆంధ్ర ప్రగతి కడప జూన్ 22:



కర్నూలు పట్టణంలోని ఎస్ఆర్ జూనియర్ కాలేజీ వివాదాలకు నిలమైందనీ , విద్యార్థుల నుండి విచ్చల విడిగా ఫీజుల దందా చేస్తూ , విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న కర్నూలు పట్టణంలోని ఎస్ఆర్ జూనియర్ కాలేజీ గుర్తింపును రద్దు చేసి , కాలేజీని సీజ్ చేయాలని కోరుతూ నేడు కడప ఇంటర్ కాలేజీల ఆర్జేడీ రవికి రాయలసీమ విద్యార్థి , యువజన సంఘాల జేఏసీ నేతలు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి , యువజన సంఘాల జేఏసీ నేతలు రామినేని రాజునాయుడు , బందెల ఓబులేసు , శేక్ రియాజ్ , జయరాజు మాట్లాడుతూ ...కర్నూలు పట్టణంలోని ఎస్ఆర్ జూనియర్ కాలేజీ యాజమాన్యం డబ్బు సంపాధనే లక్ష్యంగా , వివిధ ఆర్భాటాలతో విద్యార్థులను ఇంటర్ విద్యలో చేర్చుకొని , వివిధ రకాల ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని జలగల్లా పీడుస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి మూడు బ్రాంచిలలో హాస్టల్ వసతిని ఏర్పాటు చేసి ఒక్కో విద్యార్థి నుండి హాస్టల్ ఫీజుల పేరుతో లక్షా ముప్పై వేలు వసూలు చేస్తున్నారనీ వారు వాపోయారు. ఇదే విషయమై ఫీజుల ఒత్తిడి కారణంగా ఈ విద్యాసంవత్సరం ఫిబ్రవరి 18వ తేదీన ఇదే కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదివే విద్యార్థి కళాశాల హాస్టల్లోనే ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు.!

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# రాజధానికి రూ.25 లక్షల విరాళం ఇచ్చిన వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి

-పొలం అమ్మి రాజధానికి విరాళం ఇచ్చిన వైష్ణవి స్ఫూర్తిని అభినందించిన సీఎం చంద్రబాబు.

-పోలవరం కోసం మరో రూ.1 లక్ష విరాళం ఇచ్చిన వైష్ణవిని ప్రశంసించిన ముఖ్యమంత్రి.

**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 22:** ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి, రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వైష్ణవి అనే వైద్య విద్యార్థిని విరాళం అందించారు. ఏలూరు జిల్లా, ముదినేపల్లికి చెందిన అంబుల వైష్ణవి శనివారం ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబు నాయుడుని శనివారం కలిసి విరాళం అందించారు. అమరావతి నిర్మాణానికి రూ.25 లక్షలు, పోలవరం ప్రాజెక్టుకు రూ.1 లక్ష చొప్పున విరాళం ఇస్తూ సీఎం చంద్రబాబుకు చెక్కు అందించారు. తమకున్న మూడు ఎకరాల భూమిలో ఎకరా అమ్మగా వచ్చిన రూ.25 లక్షలను రాజధానికి, తన బంగారు గాజులు అమ్మగా వచ్చిన రూ.1 లక్షను పోలవరానికి విరాళంగా అందించినట్లు వైష్ణవి తెలిపారు.



రాజధానిని నిర్మిద్దాం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాం అనే ఆలోచనతో పనిచేస్తున్న ప్రభుత్వానికి తనవంతుగా ఈ విరాళం ఇచ్చినట్లు ఆమె తెలిపారు. రాజధాని నిర్మాణం కోసం వైష్ణవి పొలం అమ్మి మరీ విరాళం ఇవ్వడం గొప్ప విషయం అని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం విద్యార్థిగానే ఉన్న వైష్ణవి....తండ్రి సహకారంతో రాజధాని కోసం, పోలవరం కోసం విరాళం ఇవ్వడం ఎంతో గొప్ప విషయం అన్నారు. నేటి యువతకు వైష్ణవి ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ఇలాంటి యువత కలలు తమ ప్రభుత్వం నిజం చేస్తుందని చంద్రబాబు అన్నారు. ఎటువంటి లాభాపేక్షలేకుండా ఇంత చిన్న వయసులో ఇంత గొప్ప మనసు చాటిని వైష్ణవిని సీఎం శాలువా కప్పి సత్కరించారు. స్ఫూర్తి దాయకంగా నిలిచిన వైష్ణవిని సీఎం అమరావతి కి బ్రాండ్ అంబాసిడర్ గా నియమిస్తున్నట్లు ప్రకటించారు. వైష్ణవి విజయవాడలోని ఓ మెడికల్ కాలేజ్ లో ప్రస్తుతం ఎంబిబిఎస్ సెకండ్ ఇయర్ చదువుతున్నారు. ఈ సందర్భంగా వైష్ణవితో పాటు, ఆమె తండ్రి అంబుల మనోజ్ ను సిఎం చంద్రబాబు అభినందించారు.

# ఉప ముఖ్యమంత్రి 'జన దర్బార్'

-జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద ప్రజా సమస్యలు వినేందుకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్.

**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 22:** శనివారం మధ్యాహ్నం బాధితుల సమస్యలను నేరుగా విన్నఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక హెల్ప్ డెస్క్ మీద ఏర్పాటు చేశారు.
ప్రతిపక్షంలో ఉన్నా... అధికారపక్షంలో ఉన్నా ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా అడుగులు వేయడమే తన మొదటి ప్రాధాన్యం అని పవన్ కళ్యాణ్ మరోసారి నిరూపించారు. సమస్యలతో ఉన్న ప్రజలు తనను కలుసుకునేందుకు ఎప్పుడొచ్చినా తాను వారిని స్వయంగా కలుస్తానన్న మాటను నిజం చేస్తూ ఉప ముఖ్యమంత్రి హోదాలో శనివారం జనసేన పార్టీ కార్యాలయానికి వినతులు తీసుకొని వచ్చిన బాధితులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలు నేరుగా విన్నారు. పరిష్కారానికి తగు హామీలను ఇచ్చారు. శనివారం మధ్యాహ్నం అసెంబ్లీ నుంచి తిరిగి వస్తూ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వెలుపల బాధితుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ వద్ద ఆగి అక్కడే కూర్చొని బాధితుల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించారు. వారి కష్టాలను ఓపికగా విన్నారు. సమస్యల పరిష్కారానికి భరోసా ఇచ్చి పంపించారు.



ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జనవాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి ఏవిధంగా వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారో ఇప్పుడు అదే స్ఫూర్తిని కొనసాగిస్తున్నారు. వెంటనే వారి సమస్యలకు ఓ పరిష్కారం చూపే బాధ్యతను తీసుకున్నారు.


**కుమార్తె అదృశ్యమైందని ఫిర్యాదు**

విజయవాడలో చదువుకుంటున్న తన కుమార్తె మైనర్ అనీ... ఆమెను ప్రేమ పేరిట ట్రాప్ చేశారని, గత తొమ్మిది నెలలుగా ఆమె జాడ తెలియడం లేదని భీమవరం నుంచి వచ్చిన శివకుమారి అనే బాధితురాలు శ్రీ పవన్ కళ్యాణ్ ముందు కన్నీటితో మొరపెట్టుకుంది. తమ కూతురు చదువుకునే విజయవాడ కమిషనరేట్ పరిధిలోనిది కావడంతో మాచవరం పోలీస్ స్టేషన్లో దీనిపై ఫిర్యాదు చేశామని, తమ కూతురు జాడ తెలిసినా పోలీసులు స్పందించడంలేదని వేదన చెందారు. జాడ తెలిశాక కూడా తమ బిడ్డను తమకు అప్పగించడం లేదని ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీని చూపారు.వెంటనే స్పందించిన ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ మాచవరం సీఐకు ఫోన్ చేసి కేసు వివరాలు తెలుసుకున్నారు. దీనిపై చర్యలకు ఆదేశించారు. బాధితులను పార్టీ ఆఫీస్ వాహనంలోనే మాచవరం పోలీస్ స్టేషన్ కు పంపించారు.

మాచర్ల నియోజకవర్గం రెంటచింతల ప్రాంతానికి చెందిన మత్స్యకారుడు జంపయ్యను ఇంటి కోసం సొంత మనవళ్లే వేధిస్తున్నారని, హింసిస్తున్నారని జంపయ్య దంపతులు శ్రీ పవన్ కళ్యాణ్ కి విన్నవించుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వాపోయారు. అక్కడున్న రెవెన్యూ, పోలీసు అధికారులతో మాట్లాడతామని శ్రీ పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.
కర్నూలు జిల్లాకు చెందిన శ్రీమతి సువర్ణ తన కుమారుడికి బ్రెయిన్ ఆపరేషన్ కోసం ఆర్థిక సాయం అందించే ఏర్పాట్లు చేయాలని కోరారు. జగయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో పని చేస్తున్న శ్రీ పాటి నాగరాజు అనే అవుట్ సోర్సింగు ఉద్యోగి తనను రాజకీయ పరమైన కారణాలతో కక్షకట్టి ఉద్యోగం నుంచి తొలగించారని, తనను ఆదుకోవాలని శ్రీ పవన్ కళ్యాణ్ కి వినతిపత్రం అందజేశారు. 30 మంది దివ్యాంగులు తమ సమస్యలను చెప్పుకునేందుకు పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. వారందరితో ప్రత్యేకంగా మాట్లాడిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రక్షాళనకు ఉన్నత స్థాయి నిపుణుల కమిటీ

**ఆంధ్ర ప్రగతి జూన్ 22:** యూజీసీ-నెట్ ప్రశ్నాపత్రం లీకైనట్టు గుర్తించి.. పరీక్షను రద్దు చేసిన నేపథ్యంలో అడ్మిషన్లు, రిక్రూట్‌మెంట్ కోసం దేశవ్యాప్తంగా పలు పరీక్షలను నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రక్షాళనపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించింది. పరీక్షలను పారదర్శకంగా, సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు సిఫార్సుల కోసం ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఏడుగురు సభ్యులతో కూడిన ఈ కమిటీకి ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ కె.రాధాకృష్ణన్ సారథ్యం వహించనున్నారు. ఈ మేరకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ శనివారం ప్రకటన విడుదల చేసింది.
యూజీసీ-నెట్ నెట్ పరీక్షను రద్దు కావడం, పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగాయని పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తమైన నేపథ్యంలో కేంద్రం ఈ చర్యకు





ఉపక్రమించింది. పరీక్ష నిర్వహణ ప్రక్రియలో సంస్కరణలు, పరీక్షల సమాచార సెక్యూరిటీ ప్రోటోకాల్‌ను మరింత మెరుగుపరచడం, ఎన్‌టీఏ నిర్మాణం, పనితీరు పెంపు వంటి అంశాలపై ఉన్నత స్థాయి కమిటీకి సిఫార్సులు చేయనుంది. రెండు నెలల్లోగా నివేదికను అందించాలని కమిటీని కేంద్రం ఆదేశించింది.

### కమిటీ సభ్యులు వీరే..

నిపుణుల కమిటీ చైర్మన్‌గా ఇస్రో మాజీ చీఫ్, ఐఐటీ కాన్పూర్ గవర్నర్ల బోర్డు చైర్మన్ డాక్టర్ కె.రాధాకృష్ణన్ వ్యవహరించనున్నారు. ఎయిమ్స్-ఢిల్లీ మాజీ డైరెక్టర్ డాక్టర్ రణదీప్ గులేరియా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి జె రావు, ఐఐటీ మద్రాస్‌లోని సివిల్ ఇంజినీరింగ్ విభాగ గౌరవ ప్రొఫెసర్ కె.రామమూర్తి, పీపుల్ స్ట్రాంగ్ సంస్థ సహ వ్యవస్థాపకుడు, కర్మయోగి భారత్ బోర్డు సభ్యుడు పంకజ్ బన్సల్, ఐఐటీ ఢిల్లీ స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ ఆదిత్య మిట్టల్ సభ్యులుగా ఉండనున్నారు. ఇక విద్యా మంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీగా ఉన్న గోవింద్ జైస్వాల్ సభ్య కార్యదర్శిగా వ్యవహరించనున్నారు.

# నీట్ పరీక్షలో అవకతవకలపై సీబీఐ, ఈడీ దర్యాప్తు కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్

**ఆంధ్ర ప్రగతి జూన్ 22:** నీట్ యూజీ-2024 పరీక్షలో అవకతవకలపై సీబీఐ, ఈడీ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ సుప్రీంకోర్టులో శనివారం పిటిషన్ దాఖలైంది. నీట్ పరీక్ష రాసిన 10 మంది అభ్యర్థులు ఈ పిటిషన్ దాఖలు చేశారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ, అవకతవకలపై బీహార్ పోలీసులు త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి,




సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించాలని వారు పిటిషన్‌లో కోరారు. నీట్ యూజీ 2024 పరీక్ష రద్దుతో తలెత్తే పరిణామాల గురించి పూర్తిగా తెలుసునని... కానీ ఇంతకుమించి తమకు ప్రత్యామ్నాయం లేదని పిటిషనర్లు పేర్కొన్నారు.నీట్ పరీక్ష నిర్వహణ పలు అవకతవకలతో కూడుకున్నదని... పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు సకాలంలో ప్రశ్నాపత్రాలు అందించలేదని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. మరికొన్నిచోట్ల తప్పుడు సెట్ ప్రశ్నాపత్రాలు ఇచ్చి తర్వాత వెనక్కి తీసుకున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో, నీట్ యూజీ 2024 రద్దుతో పాటు కోర్టు పర్యవేక్షణతో దర్యాప్తు చేయాలని దాఖలైన పిటిషన్ల మీద అభిప్రాయాలు తెలపాలని కేంద్ర ప్రభుత్వానికి, ఎన్టీఏలకు సుప్రీంకోర్టు ఇదివరకే నోటీసులు జారీ చేసింది. అయితే నీట్ కౌన్సెలింగ్ ప్రక్రియను నిలిపివేయబోమని స్పష్టం చేసింది.

# అంతరిక్షం నుంచి సునీతా విలియమ్స్ తిరుగు ప్రయాణం మరింత ఆలస్యం!

**ఆంధ్ర ప్రగతి జూన్ 22:** భారత సంతతి అమెరికా వ్యోమగామి సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్‌లు ప్రయాణించిన బోయింగ్ స్టార్ లైనర్ వ్యోమనౌక తిరుగు ప్రయాణంలో సమస్యలు తలెత్తాయి. దీంతో ఈ వ్యోమనౌక ల్యాండింగ్ వాయిదాపడింది. ఈ వ్యోమనౌక సాంకేతిక సమస్యల కారణంగా పలుమార్లు వాయిదాపడి... ఎట్టకేలకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి అడుగు పెట్టింది. ఈ బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌక జూన్ 5న అంతరిక్షంలోకి చేరుకుంది.



10 రోజుల మిషన్‌లో భాగంగా సునీతా, విల్‌మోర్ ఈ రోదసీ యాత్రను చేపట్టారు. జూన్ 14న వీరిద్దరు భూమి వైపు తిరుగు ప్రయాణం కావాల్సి ఉంది. కానీ స్టార్‌లైనర్ వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో భూమిపై ల్యాండింగ్‌ను వాయిదా వేశారు. జూన్ 26న వీరు తిరుగు ప్రయాణం కానున్నట్లు నాసా ఆ తర్వాత ప్రకటించింది. కానీ మరోసారి ఇది వాయిదాపడింది. కొత్త తేదీని వెల్లడించాల్సి ఉంది. అన్నీ అనుకూలిస్తే జులై 2న వీరి రిటర్న్ జర్నీ ఉండవచ్చునని నాసా అంచనా వేస్తోంది.

# రామోజీరావు సంస్మరణ సభను నిర్వహిస్తున్న ఏపీ ప్రభుత్వం

**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 22:** ఈనాడు గ్రూప్ సంస్థల అధిపతి రామోజీరావు ఇటీవల కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఈ నెల 27న రామోజీరావు సంస్మరణ సభను అధికారికంగా నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై ఏపీ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పందించారు. అసెంబ్లీ వద్ద



ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. విజయవాడ వద్ద అనుమోలు గార్డెన్స్ లో రామోజీరావు సంస్మరణ సభ నిర్వహిస్తున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమంపై చర్చించారని మంత్రి పార్థసారథి తెలిపారు. గతంలో ఇదే మైదానంలో ఎన్టీఆర్ శతజయంతి కార్యక్రమం నిర్వహించామని, ఇప్పుడు రామోజీ సంస్మరణ సభ కూడా ఇక్కడే ఏర్పాటు చేశామని చెప్పారు

# అమర్‌నాథ్ యాత్రకు భద్రత కట్టుదిట్టం



**ఆంధ్ర ప్రగతి జూన్ 22:** మరో వారం రోజుల్లో అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేసి యాత్రికులకు మరింత మెరుగైన సౌకర్యాలను కల్పించడానికి అన్ని చర్యలను చేపట్టినట్లు జమ్మూ కశ్మీరు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా శనివారం తెలిపారు. జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన జమ్మూ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు ఆనంద్ జైన్ యాత్రను భగ్నం చేసేందుకు ఉగ్రవాదులు చేసే ప్రయత్నాలను భగ్నం చేయడానికి అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన పోలీసు అధికారులకు సూచించినట్లు శనివారం అధికారులు తెలిపారు. అమర్‌నాథ్ యాత్ర ప్రారంభానికి సూచికగా శ్రీనగర్‌లోని రాజ్‌భవన్‌లో శనివారం ఉదయంజరిగిన ప్రథమ్ పూజలో పాల్గొన్న సిన్హా మాట్లాడుతూ జూన్ 29 నుంచి దేశవ్యాప్తంగా భక్తులకు అమర్‌నాథ్ మంచు లింగ దర్శనం ప్రారంభమవుతుందని తెలిపారు. యాత్రికుల కోసం శ్రీఅమర్‌నాథ్ క్షేత్ర బోర్డు, జమ్మూ కశ్మీరు పాలనా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు. గడచిన రెండేళ్లలో యాత్రికులకు సౌకర్యాలు చాలా మెరుగుపడినట్లు ఆయన చెప్పారు. మంచు లింగం ఉండే గుహతో వెళ్లే రహదారులను మెరుగుపరిచినట్లు ఆయన చెప్పారు. కొన్ని ఇరుకు మార్గాలను బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్(బిఆర్ఓ) ఈ ఏడాది వెడల్పు చేసినట్లు సిన్హా తెలిపారు. ఈసారి యాత్రికులు మరింత సులభంగా, సౌకర్యవంతంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నట్లు ఆయన అన్నారు. అన్ని మతాలకు చెందిన ప్రజలు అమర్‌నాథ్ యాత్రను బలపరుస్తున్నారని ఆయన అన్నారు.